# అంపశయ్య

న్యాయపతి కమలారాణి

అబ్బ కంపు! ఆ తలుపులు వేసేయండి. మేం యిక్కడ భోజనాలు చెయ్యాలా! వద్దా...? మీకేం పోయింది! మా ముక్కులు బ్రద్దలైపోతున్నాయి. పాడు సంత!

చిర్రు బుర్రులాడింది కామేశ్వరి.

ఆమె ధోరణికి అలవాటుపడిపోయిన సీతాపతి తండ్రిపడుకున్న గదితలుపు దగ్గరగావేసి వచ్చేడు.

"అయినా ఈ మునలాయనకి మరేం పన్లేదు. ఎంత తిండిపెట్టినా చాలదు. అన్నమానం ఆకలే ఆయనకి!.... ఈ మనిషిని.....యింక....భరించలేం బాబూ!" స్టైల్‌గా వినుక్కుంటున్న భార్యవంక అసహాయంగా....అదోలా చూసేడు సీతాపతి.

ఇంత కొంచెం అన్నం.... కూర.... ముష్టివాళ్ళకి వేసినట్టుగా పగల ఏపన్నెండు టికో పట్టుకొచ్చి పెడ్తుంది. అంతే. మళ్లీ రాత్రికే! మాటలు మాత్రం.....!

తన పిరికి తనాన్ని, చేతకాని తనాన్ని అవకాశంగా తీసుకుని పాపం తండ్రిని నానా అవస్థలు పెడ్తున్న పెళ్లాన్ని అంతకంటె యింకేం చెయ్యలేడు సీతాపతి. ఆమె నోటికి యింటిపరువుకి జడిసి నోరెత్తడు పాపం. తండ్రికి పక్షవాతం వచ్చి మంచం మీదనించి లేవలేడు. అన్నీ మంచంమీదే! ఆయనకి సీతాపతి ఒక్కడే కొడుకు, వున్న ఒక కొడుకు దగ్గరా చివరి రోజులు వెళ్లదీయడం ధర్మం. అందుకే యిన్నాళ్లూ ఆ కూతురి దగ్గరా, ఈ కూతురి దగ్గరా వున్నా చివరికి యిల్లు అమ్మేసిన డబ్బు, బ్యాంకులో వున్న డబ్బు, ఆఖరికి పెళ్లాం పేర్న వున్నడబ్బు కూడా ఆడపిల్లలకి యివ్వకుండా, ముసలాయన, మొత్తం అంతా తీసుకొచ్చి కొడుకుచేతిలో పోసేడు! ఇది కాక నెలనెలా పెన్షన్ డబ్బు ఎనిమిది వందలు వస్తుంది. దాంతో తన రోజులు సుఖంగా వెళ్లిపోతాయి. ఇక నిశ్చింతగా వుండొచ్చు అనుకున్నారాయన పాపం! తనెవరికీ భారం కాడు. కోడలు తప్పకుండా తనని బాగా చూసుకుంటుందన్న ధీమాతో ఆ యింట్లో అడుగు పెట్టారు నారాయణరావు గారు.

సీతాపతిది మంచి వుద్యోగమే. బాగానే సంపాదిస్తున్నాడు. ముగ్గురు కొడుకులు. డబ్బుకి, సుఖాలకి ఏవిధమైన లోటు లేని సంసారం. ఇంట్లో అన్ని రకాల సదుపాయాలు వున్నాయి, నిశ్చింతగా, హాయిగా వుండొచ్చనుకున్న నారాయణరావు గారి నమ్మకం మండు వేసవిలోని మంచు ముక్కలా కరిగిపోసాగింది.

పెన్షన్ రాగానే కొడుకు చేతికిచ్చేస్తారు ..... ఆయన, కొడుకు చేతిలోంచి కోడలు వచ్చి ఆ డబ్బు గద్దలా తన్నుకు పోతుందని పాపం ముసలాయనకి తెలీదు.

* * *

నారాయణరావుగారి గదిలోని వస్తువు లన్నీ అతనిలాగే జీర్ణావస్థలో వున్నాయి. మంచి దుప్పటి లేదు. మంచి షర్టులు లేవు. మంచి లుంగీలు లేవు.

గట్టిగా వుండలు కట్టి ఎత్తుపల్లాలతో వున్న పాత దూదితో తయారయిన తలగడా.. ఆ తలగడాకి గలేబు బాగా మాసిపోయి వుంది. కప్పుకున్న దుప్పటినిండా చిరుగులే. లుంగీ నిండా మరకలే. ఏ షర్టుకీ గుండీలు లేవు. ఆ గదిలోని ప్రతీవస్తువూ కంపు గొడ్డు దరిద్రానికి ప్రతీకల్లా కనిపిస్తున్నాయి. అటాచ్‌డ్ బాత్‌రూం వుంది. కాని అక్కడిదాకా వెళ్లడానికి పక్షవాతంతో చచ్చుపడిపోయిన అతని కాలు, చేయి సహకరించవు!

డబ్బున్నవాడికి వృద్ధాప్యం శాపం కాదని ఒకప్పుడు తన స్నేహితులతో అడ్డంగా వాదించే వారు............ ఆయన! కాని యిప్పుడనిపిస్తున్నాది దేనికైనా అదృష్టం వుండాలని అందరికీ డబ్బు సుఖాన్నివ్వదు!

అతనికి... తన చేతకాని కొడుకు మీద కోపంలేదు.

పెద్దలంటే ఏ మాత్రం గౌరవం... అభిమానంలేని కోడలు మీద కోపం లేదు. అసలు తనమాట వినిపించుకొని పిల్చినా పలకని కోడలమీద కోపంలేదు. కోపమంతా తనని పుట్టించిన ఆ దేవుడి మీదా! తన దురదృష్టం మీదా! ఎవర్ని నిందించి ఏం లాభం? ఈ జీవితం యిలా వెళ్లిపోవాలని రాసిపెట్టివుంది..... అని సరిపెట్టుకున్నారు పాపం!

తన ప్రపంచమంతా ఆ గదే.

తన భావాలు... కోరికలు, బాధలు... కష్టాలు, అన్నీ చెప్పుకుంటే వినే ఆ గది నాలుగు గోడలే అనే తన స్నేహితులు!

కొడుక్కి తనతో మాట్లాడ్డానికి తీరిక వుండదు.

కోడలు గదిలోకి రావడం అంటే... ముక్కు మూసుకుని వచ్చి ప్లేట్లో యింత అన్నం పెట్టేసి వెళ్ళిపోతుంది! మనవలు యిటు వైపుకి రానేరారు.

తనతో ఆప్యాయంగా మాట్లాడ్డానికి ఎవరూ లేరు!

మనిషి బ్రతకడానికి ఆక్సిజన్ ఎంత అవసరమో ఆప్యాయత కూడా అంతే అవసరం!

ఆత్మీయతని, అనురాగాన్ని కొనలేం!

బలవంతంగా యిరులనించి లాక్కునే వస్తువు కూడా కాదు అది!

తను ఓడిపోయేడు. డబ్బే తన చేతుల్లోంచి జారిపోతున్నప్పుడు....తనేం చెయ్యగల్గుతున్నాడు?!

పెన్షన్ డబ్బు తన దగ్గరే వుంచుకుని ఎప్పుడైనా తనకేదైనా తినాలనిపిస్తే తెప్పించుకుని తిందామన్నా తెచ్చిపెట్టేవాళ్లు లేరు.

"ఆ ముసలాయన దగ్గర ఎందుకు డబ్బు? ఏంచేసుకుంటారు? లేవాలా.... తిరగాలా! తలగడా కింద, పరుపు కింద దాస్తే తడిసి పాడైపోవడం తప్పించి" అని కోడలు కొడుక్కి చెప్పి పంపిస్తుంది!

తను అశక్తుడు! పూర్తిగా యితరుల మీద ఆధారపడివున్నాడు! తన ఒక్కగానొక్క కొడుకుని గుండెలమీద పెట్టుకుని పెంచేడు!

తన పంచప్రాణాలూ వాడిమీదే పెట్టుకుని బ్రతికేడు.

కొడుకు పెద్ద చదువు చదివి మంచి వుద్యోగం నంపాదించుకుని ప్రయోజ కుడయ్యేక తను ఎంత మురిసిపోయేడు!

తన పెళ్లాం కంటే ఎక్కువగా తనేవాడ్ని చూసుకుని పొంగిపోయేడు!!

అలాంటిది.... ఈ రోజు... నారాయణ రావుగారు... నిజం చెప్పాలంటే.... నరకం... అనుభవిస్తున్నారు.

* * *

అవతల గదిలో సీతాపతి అంటున్నాడు, “నువ్వు చెయ్యలేకపోతే



ఎవరినన్నా మనిషిని పెడదాం నాన్న బట్టలు వుతకడానికి, గది శుభ్రం చెయ్యడానికి......"

"మీరు వూరుకోండి. మీకేం తెలీదు అయినా నిముష నిముషానికి పక్కబట్టలు పాడు చేసుకుంటూ వుంటే ఎంతడబ్బు పోసినా ఈ రోజుల్లో ఎవడొచ్చి చేస్తాడండీ! నాలుగు రోజులు చేస్తాడు. తర్వాత వాడు మానేస్తే ఆ పట్టాభిషేకం మనకే కదూ!" గట్టిగా కసిరింది కామేశ్వరి.

పోనీ ఓల్డేజ్ హోమ్‌లో చేరిస్తే.... అన్న ఆలోచన వచ్చింది సీతాపతికి.

ఆ మాట అన్నాడు పెళ్లాంతో.

"బాగుంది వరస. అక్కడేదో వుత్తపుణ్యానికి చేర్చుకుంటున్నట్టు! అయినా మన పరువు ఏం అయి పోవాలి!" విసవిసా వెళ్లి పోయింది అక్కడ్నుంచి...

మరి నోరెత్తలేదు సీతాపతి.

ఇరుగు - పొరుగు యిళ్ళవాళ్లు, స్నేహితులు, బంధువులు ఎవరైనా వస్తే మటుకు గొంతు పెంచి గట్టిగా అంటుంది.

"మా మావగార్కి యిరవై నాలు గ్గంటలలో తిండి ధ్యాసే పెద్దవారుకదా పాపం ఏదో ఒకటి తినాలని వుంటుంది. పొద్దుట లేచింది మొదలు ఆయనక్కావల్సిన వన్నీ చేసిపెట్టి.... ఆయన సేవలు చేసేసర్కి నా పని అయిపోతున్నది. ఆ ముసలాయిన్ని వదిలేసి ఎక్కడికీ వెళ్ళడం కూడా అవడం లేదు. సినిమాలు, పార్కులు, క్లబ్బులు, పేరంటాలు.... అన్నీ మానేనుకున్నా మనుకోండి, ఆయన్నించి!" ఏడు వూళ్లకి వినబడినట్టుగా అంటుంది మావగారి మీద ఎక్కడలేని అభిమానం వలకబోస్తూ.

"నువ్వు కాబట్టి చేస్తున్నావు! ఇంకా ఈ రోజుల్లో ఎవరు చేస్తున్నారు చెప్పు మావగార్కి యిన్ని సేవలు" అని వచ్చిన వాళ్లు అంటే మురిసి పోయినవాళ్లకి బాగా మర్యాదలు చేసి పంపిస్తుంది కామేశ్వరి.

"మా మావగార్కి డిస్టర్బెన్స్ అవుతుంది. ఆయనకి ఎవరన్నా గట్టిగా మాట్లాడుకున్నా.... గోలపెట్టినా... పడదు. అందుకే ఎప్పుడూ తలుపులు వేసి వుంచుతాం." అంటూ నవ్వేస్తుంది ఆమె.

ఆ కంపులోనే ముసలాయన్ని అతని ఖర్మానికి అతన్ని వదిలేసి తలుపులేస్తారు. కోడలు, మనవలు తనకి గది శుభ్రం చేసుకునే ఓపికలేదు. ఇంకెవరూ వచ్చి గది శుభ్రం చెయ్యరు. ఎప్పుడైనా కోడలు యింట్లో లేనప్పుడు కొడుకేవచ్చి ఎవరు వెనకనించి తరువుకొస్తున్నట్లుగా గది ఫినాయిల్ వేసి కడిగేసి, పక్కబట్టలు గబగబా సర్దేసి వెళ్ళిపోతాడు. అంతే! కాని ఒక్కరు... ఒక్కరు కూడా ఆ గదిలోకి వచ్చి ఆయనతో హాయిగా మాట్లాడిన వారులేరు.

"నాన్నా! ఏం కావాలి మీకు?" అని సీతాపతి అడగడు. అడిగితే ఆయన ఏమన్నా కోరికలు కోరితే తీర్చడానికి సీతాపతికి హక్కు లేదు. కాస్సేపు దగ్గర కూర్చుని మాట్లాడదామంటే "ఆ కంపులో ఏం కూర్చుంటారు? యిలా అంటే!" అని సాగదీస్తూ పిలిచేస్తుంది కామేశ్వరి.



### అమ్మ పాత్రలో రతి

ఆ మధ్యదాకా హీరోయిన్ పాత్రలు వేసిన రతీ అగ్నిహోత్రిని ఎవరూ మరిచి పోయి ఉండరు. ఏక్‌దూజేకేలియేతో అపార ప్రజాదరణ పొందింది. అలాంటి రతి ఇప్పుడు తల్లి పాత్రలో ప్రవేశించింది. ఒక తాజా సినిమాలో ఆమె సల్మాన్‌ఖాన్ తల్లి పాత్రపోషిస్తోంది. డేవిడ్ ధావన్ సినిమా ఇది. ఆవిడ చాలాబాగుంది. నా అక్కలా ఉంటుంది. తల్లిపాత్ర వేయడమేమిటి? అని సల్మాన్ ప్రతి ఒకరి దగ్గరా చెప్పి తెగజాలిపడిపోతున్నాట. ఇకముందు నా ప్రతి సినిమాలో ఆమె ఉండాలి. అని చెబుతున్నాడట. పెళ్లయిన రతి పాతివ్రత్యం నిరాఘాటంగా సాగుతోంది.

ఉన్నట్టుండి ఒకరోజు ఈ బాధలన్నిటి నుండి విముక్తి కలిగింది ఆయనకి!

నిద్రలో ఎప్పుడు ప్రాణం పోయిందో ఎవరికీ తెలీదు. మూగగోడలు మాట్లాడలేవు. చీమలు పట్టేస్తున్న శరీరాన్ని ఒక్కసారి అనుమానం వచ్చి ముట్టుకు చూసేడు సీతాపతి బావురుమన్నాడు.

కామేశ్వరి ఏడుస్తోంది... నలుగురి కోసం!?

ఎదురింట్లో వున్న జగదాంబ వచ్చింది స్నేహితురాలిని పలుకరిద్దామని పెద్ద గీతని చిన్నది చెయ్యాలంటే దాని పక్కన అంతకంటె పెద్దగీత గియ్యాలి. కామేశ్వరి కంటి నాలుగు ఆకులు ఎక్కువే చదివింది జగదాంబ.

నిజంగా జగదాంబ కంటె కామేశ్వరే నయం అనిపించేలా వుంది ఆమె మాట తీరు.

జగదాంబ, కామేశ్వరిని పట్టుకు ఏడ్చేస్తూం అంది "కామేశ్వరీ! మీరు నిజంగా ఎంతో పుణ్యం సంపాదించేరు. మంచం పట్టిన ముసలి మావగార్కి సేవలు చేసి చేసి మీ జన్మ ధన్యమైంది. మిమ్మల్ని చూస్తుంటే నా మీద నాకే అసహ్యం కల్గుతోంది. మీ దగ్గర దాపరికం ఎందుకు? నాక్కూడా మీలాగ మావగార్కి సేవలుచేసి పుణ్యం సంపాదించాలనిపిస్తోంది. కాని నాకు మావగారులేరు. ఎంచక్కా ఎవరినైనా ముసలాయన్ని పెంచుకుని మావగారిలాగ భావించి ఆయనకి సేవలు చెయ్యాలని వుంది...." పైకి అలా అంటూనే ఆమె మనసు యింకో విధంగా ఆలోచిస్తోంది... "ఇటు ఎలాగూ రాజకీయాల్లో చేరబోతున్నాను కదా. ఇలా ఎవరినైనా ముసలాయన్ని పెంచుకుని మావగారికి సేవలు చేసినట్టుగా చేస్తే పబ్లిసిటీ బోలెడు లభిస్తుంది. రేపు ఎలక్షన్లు నించుంటే ఓట్లు పడాలి కదా మరి....." అలా ఆలోచిస్తూనే పైకి మాత్రం కామేశ్వరిని అడుగుతోంది...." మీ అభిప్రాయం ఏమిటి? చెప్పండి అంటూ.

అంతటి కామేశ్వరి తెల్లబోతోంది ఆవిడమాటలకి!!

నారాయణరావుగారి ఆత్మ వాళ్లిద్దర్నీ చూసి విరక్తిగా నవ్వుకుంది! "నా కోడలు లాంటి వాళ్లు ఈ సమాజంలో చాలామంది వున్నారన్న మాట!!" బాధగా అనుకుంది ఆ గది నాలుగు గోడల మధ్య యింకా తిరుగుతున్న అతని ఆత్మ...!!